జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
గురువారం 14-8-2025


# చేపపిల్లల జాడేది..?

సిరిసిల్ల : చేపపిల్లలు ఒడ్డున పడి విలవిలలాడుతున్నట్లుగా ఉంది మత్స్యకారుల పరిస్థితి.. ఉచిత చేపపిల్లల పంపిణీపై నీలినీడలు కమ్ముకోవడంతో గంగ పుత్రులు, ముదిరాజులో నిరాశ వ్యక్తమవుతోంది. ప్రతి సంవత్సరం మే మాసంలో టెండర్ల ప్రక్రియ మొదలుపెట్టేవారు. ఈసారి ఆగస్టు మాసం మధ్యలోకి వస్తున్న టెండర్ల ఊసే లేదు. ప్రభుత్వం నుంచి కూడా ఉచిత చేపపిల్లల పంపిణీపై స్పష్టత ఇవ్వడం లేదు. ఈ ఏడాది చేపపిల్లల పంపిణీ ఉన్నట్లా.. లేనట్లా.. అనే సందిగ్ధంలో మత్స్యకారులు ఉన్నారు. గత సంవత్సరం ఆలస్యంగా చేప పిల్లలు వదలడం వల్ల నష్టం జరిగిందని, ఈసారి కూడా చేపపిల్లలు ఆలస్యంగా వదిలితే ఎదుగుదల లేక నష్టమే మిగులుతుందని మత్స్యకారులు అంటున్నారు. మత్స్యకారుల ఉపాధికి దోహదపడుతున్న ఉచిత చేపపిల్లల పంపిణీపై ఎలాంటి కార్యాచరణ లేకపోవడంతో పథకంపై అనేక సందేహాలు తలెత్తుతున్నాయి. చేపపిల్లల పంపిణీ ఉండదనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. గత ఏడాది ప్రభుత్వం టెండర్ల ప్రక్రియ ఆలస్యంగా మొదలుపెట్టింది. కాంట్రాక్టర్లు కూడా అంతగా ఆసక్తి చూపలేదు. సమయం దాటిపోవడంతో 50 శాతానికి చేప పిల్లల పంపిణీ లక్ష్యంగా మార్చుకున్న దానిని కూడా పూర్తి చేయలేకపోయారనే విమర్శలు ఉన్నాయి. 2024-2025 సంవత్సరానికి రూ.1.59 కోట్ల విలువైన 1.41 కోట్ల చేప పిల్లల సరఫరాకు టెండర్లు పిలిచినా చివరకు 46.71 లక్షల చేపలను 324 చెరువులు, కుంటల్లో వదిలారు. ఈసారి ముందస్తుగానే రుతుపవనాలు పలకరించినా చేప పిల్లల టెండర్ల ఊసే లేకుండాపోయింది. మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతూ నీలి విప్లవాన్ని సాధించే దిశగా మొదలుపెట్టిన చేప పిల్లల పంపిణీ ఈసారి కూడా వర్షాలు సమృద్ధిగా కురిసే సమయంలోను పంపిణీ చేసే పరిస్థితి లేదని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి



## విద్యార్థుల గ్రహణ శక్తి పెరిగేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పై అధికారులు దృష్టి సారించాలి
- పెద్దపల్లి మండలం నిమ్మపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రైమరీ స్కూల్, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), ఆగస్టు-13:- విద్యార్థుల గ్రహణ శక్తి (కాంప్రహెన్షన్) స్కిల్ పెరిగేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం పెద్దపల్లి మండలం నిమ్మపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రైమరీ స్కూల్, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలలోని 4వ తరగతి పిల్లల ఇంగ్లీష్ రీడింగ్ స్కిల్స్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పాఠశాలలో పిల్లలు బాగా చదువుతున్నారని, కాని చదవింది అర్థం చేసుకోవడంలో కొంత వెనుకబడి ఉన్నారని, పిల్లలకు చదివింది అర్థమయ్యేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని, విద్యార్థులకు గ్రహణ శక్తి పెరిగేలా చూడాలని అన్నారు.



5 లో..




## కరీంనగర్‌లో ఇద్దరు అంతర్ జిల్లా దొంగల అరెస్ట్

### 32 తులాల బంగారం స్వాధీనం

కరీంనగర్ క్రైం, ఆగస్టు 13,ప్రజాజ్యోతి:దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు అంతర్ జిల్లా దొంగలను కరీంనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు..

మిగతా 7లో...

## మెగా రక్తదాన శిబిరం





**ధర్మపురి,ఆగస్టు 13, (ప్రజాజ్యోతి):** ధర్మపురి పట్టణం లోని స్థానిక మాత్ర శ్రీ ఏసీ ఫంక్షన్ హాల్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ధర్మపురి కి చెందిన కస్తూరి శరత్ కుమార్ న్యాయవాది పది సంవత్సరాల క్రితం 2015 ఆగష్టు 13 రోజున ధర్మపురి బ్లడ్ బ్యాంక్ అనే పేరుతో వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేశారు.ఈ గ్రూప్ ద్వారా బందారి అనిల్, కస్తూరి శరత్, వారి మిత్రులు ధర్మపురి యువకులు వివిధ ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితుల్లో ఉన్న బాధితులకు సరైన సమయంలో రక్తదానం చేసి ప్రాణాలు కాపాడారు. ఇట్టి గ్రూప్ ఏర్పాటు చేసి 10సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా బందారి అనిల్, కస్తూరి శరత్ కుమార్ %d% వాట్సప్ గ్రూప్ టీమ్ అధ్వర్యంలో పట్టణంలోని స్థానిక మాత్ర శ్రీ ఏసీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో సుమారు 32 మంది యువకులు రక్తదానం చేశారు. ఇట్టి రక్తాన్ని జగిత్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంక్ కి ఇచ్చారు. నూతన డోనార్ లకి జ్యోతి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో రక్త నమూనా పరీక్షలు ఏర్పాటు చేశారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ పిల్లల వైద్యులు డా. ఎల్లాల శ్రీనివాస్ రెడ్డిలి మాట్లాడుతూ రక్తదానం చేయాలి అంటే ఆరోగ్యవ%శీ%తంగా ఉండాలి అని ఆరోగ్యవంతమైన పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలి అని జంక్ ఫుడ్ లకి దూరంగా ఉండాలని ఆరోగ్యంగా ఉన్నప్పుడే మీరు మానసికంగా ధృఢంగా ఉండి అనుకున్న లక్ష్యాలు సాధించగలుగుతారు అని అదేవిధంగా ఆల్కహాల్. గంజాయి డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలు దూరంగా ఉండాలి అని వాటి బారినపడి భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దు అని ఉన్నత చదువులు చదువుకొని తల్లితండ్రులకి మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చి పెట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో డా, ఇందారపు రామకృష్ణ ,డా మామిడి వినయ్,ఉపాధ్యాయులు గొల్లపల్లి గణేష్, చల్ల శ్రీనివాస్, గరిగె శ్రీనివాస్,వేముల గోపికృష్ణ. శ్రీనివాస్,సాయి, ల్యాబ్ టెక్నీషియన్ తిరుపతి కేరళ ఇంగ్లీష్ మీడియం %d% ఆంగ్లోవేదిక్ %d% ఏ సీ ఈ స్కూల్ లకు చెందిన సుమారు 200 మంది విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

## అర్హులను మహిళ సంఘాల్లో చేర్చండి

### సెర్ప్ ఏపియం మల్లేశం



**కొడిమ్యాల,ఆగస్ట్ 13,(ప్రజాజ్యోతి):** అర్హులైన మహిళలను తప్పనిసరిగా సంఘాల్లో చేర్చాలని సెర్ప్ ఏపియం మల్లేశం ఆదేశించారు.బుధవారం మండల కేంద్రంలోని సెర్ప్ కార్యాలయంలో నిర్వహించిన శిక్షణ తరగతిలో మాట్లాడారు.సెర్ప్ ఆదేశాల మేరకు వృద్ధ మహిళలు,దివ్యా%శీ%గులు,స్వయం ఉపాధి ప్రారంభించాలనుకునే గృహిణులను వర్గాల వారిగా సంఘాలలో చేర్చాలని సూచించారు.అర్హులైనా వారిని గుర్తించి ఈ నెల 31 తేదీ లోపు వివరాలు నమోదు చేయాలన్నారు.ఐసిడిఎస్ సూపర్వైజర్లు సుధారాణి,ఉమా మాట్లాడుతూ అర్హత కలిగిన వారిని సంఘాల్లో చేర్చాలని వారికి అవసరమైన తోడ్పాటు సెర్ప్ ద్వారా ప్రభుత్వం అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు పద్మ,కార్యదర్శి సునీత,కోశాధికారి సంధ్య,సీసీ లు పద్మ,వీర కుమార్,స్వరూప,మంగ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు చర్యలతో వరదలను ఎదుర్కొందాం

### మండలస్థాయి అధికారులతో సమావేశం

### ఎంపీడీఓ స్వరూప

**కొడిమ్యాల,ఆగస్ట్ 13,(ప్రజాజ్యోతి):** రానున్న 3,4 రోజుల్లో జిల్లాలో భారీ వర్షాలు ఉన్నందున వరద ముందస్తు జాగ్రత్తలు,సీజనల్ వ్యాధులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని కొడిమ్యాల మండల ఎంపిడిఓ స్వరూప సూచించారు.జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల స్థాయి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడారు.రాబోయే రోజుల్లో వర్షాల వలన వరదలు వస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి,సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అప్రమత్తంగా ఉండాలన్నారు.గ్రామాల్లోని లోతట్టు ప్రాంతాల్ని గుర్తించి పోలీస్,రెవెన్యూ సహకారంతో బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు.వ్యాధులు విస్తరించే అవకాశం ఉన్నందున ఆరోగ్య శాఖ అధికారులు జ్వర సర్వే చేయాలని,దోమల నివారణకు ఫాగింగ్ చేయడం,డ్రైనేజీ లు శుభ్రం చేస్తూ బ్లీచింగ్ చేయడం,గ్రామంలో ప్రసవానికి సిద్ధంగా ఉన్న వారిని గుర్తించి



సురక్షితమైన ప్రాంతానికి తరలించాలన్నారు.కూలిపోయే దశలో ఉన్న ఇండ్లను గుర్తించి వారి కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు లేదా ప్రభుత్వ పాఠశాలలో వసతి ఏర్పాటు చేయుట తదితర అంశాలపై చర్చించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కిరణ్,ఎస్సై సందీప్,పిఆర్ ఆర్డీ ఏఈ,ఎంపిఓ,మండల వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న ఒక గీత కార్మికుడని కాకుండా ప్రతి తెలంగాణ బిడ్డకు ఆదర్శనీయుడు

### ు మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

**జగిత్యాల టౌన్,ఆగస్టు 13, (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని గొల్లపల్లి చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి.జీవన్ రెడ్డి గారు మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారిపై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ ఏర్పాటు చేయడం అభినందించ విషయం.సర్వాయి పాపన్న ఒక గీత కార్మికుడని కాకుండా ప్రతి తెలంగాణ బిడ్డకు ఆదర్శనీయుడు.విప్లవ యోధుడు ఒక విధంగా విప్లవానికి నాంది పలికి ఆనాటి రాచరిక పాలన లోపట గోల్కొండ కోటపై జెండా ఎగరవేయడం వారి యొక్క కాంక్ష తన మదిలో మెదలడం కూడా తాడిత పీడిత వర్గాలకు కాకుండా సామాజికంగా వెనుకబడిన వర్గాల అందరికీ కూడా విప్లవ నాయకుడు సర్దార్ పాపన్న గౌడ్.గౌడ సామాజిక వర్గం అందరినీ నా కుటుంబ సభ్యులుగా బావిస్త గీత కార్మికుల అభ్యున్నతికి నా వంతు కృషి చేస్తా నాతో అయిందనే చెప్తా కొందరిల ఏది పడితే అది హామీ ఇవ్వను.గతంలో వైస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నేత కార్మికులకు పింఛన్ సౌకర్యం కల్పించినట్టు గీత



కార్మికులకు కూడా పింఛన్ సౌకర్యం కల్పించడంలో సఫలీకృతం చెందాను.దున్నేవాడిదే భూమి గంగపుత్రులకు చెరువులపై హక్కు గీత కార్మికులకు చెట్టుపై హక్కు ప్రవేశపెట్టింది ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం.గీతా కార్మికులకు పింఛన్ అందజేసింది కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడు ఎక్సైజ్ మంత్రిగా ఎమ్మెల్యేగా ఈత వనాలను ఏర్పాటు చేశాం కానీ ఆ వనాలను కాపాడుకునే బాధ్యత మీపై ఉంది అని గౌడ సోదరులకు సూచించారు.బీసీ కార్పొరేషన్ నుండి రుణం పొంది స్థల సేకరణ చేసే అవకాశం ఉంది అన్నారు.ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి గీత కార్మికులకు అండగా నిలుస్తానని తెలిపారు.

## అమెరికా ఇమిగ్రేషన్ నిబంధనల మార్పులు

# గొల్లపల్లి మండల తల్లిదండ్రుల్లో ఆందోళన

**గొల్లపల్లి, ఆగస్టు 14 (ప్రజా జ్యోతి) :** అమెరికా ప్రభుత్వం ఆగస్టు 15 నుంచి అమలు చేయనున్న కొత్త ఇమిగ్రేషన్ నిబంధనలు భారతీయ కుటుంబాల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా హెచ్-1బీ వీసాదారుల పిల్లలు ఈ మార్పుల వల్ల స్వదేశానికి తిరిగి రావాల్సిన పరిస్థితి ఎదుర్కొనవలసి రావొచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొత్త నిబంధనల ప్రకారం, గ్రీన్‌కార్డుల కోసం వేచి ఉన్న పిల్లలకు 21 ఏళ్లు వచ్చే వరకు మాత్రమే "అవివాహిత పిల్లలు" అనే హోదా ఉంటుంది. ఒకసారి 21 ఏళ్ల వయస్సు దాటితే, వారు అమెరికాలో కొనసాగుతూ చదువు లేదా ఉద్యోగం చేయడానికి అవసరమైన లీగల్ హోదా కోల్పోతారు. దీంతో వారిని స్వదేశానికి పంపించే అవకాశం పెరుగుతుంది.ప్రస్తుతానికి అమెరికాలో వేలాది భారతీయ కుటుంబాలు గ్రీన్‌కార్డు కోసం సంవత్సరాలుగా వేచి ఉన్నాయి. ఇమ్మిగ్రేషన్ ప్రక్రియల్లో ఉండే జాప్యం కారణంగా అనేక మంది పిల్లలు చిన్న వయసులోనే అమెరికాకు వెళ్ళి అక్కడే పెరిగారు. అమెరికా విద్యా విధానానికి అలవాటు పడి, సాంస్కృతికంగా కూడా అక్కడే స్థిరపడిన వీరు, ఒక్కసారిగా స్వదేశానికి రావాల్సి వస్తే మానసిక, విద్యా మరియు భవిష్యత్ అవకాశాల పరంగా పెద్ద దెబ్బ తగులుతుందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గొల్లపల్లి మండలానికి చెందిన అనేక కుటుంబాలు తమ పిల్లలు అమెరికా, కెనడా వంటి దేశాలలో చదువుకుంటూ ఉండగా ఈ కొత్త నియమావళి వారి భవిష్యత్తుపై మబ్బులు కమ్ముతుందని ఆత్రంగా చెబుతున్నారు. "పిల్లల కోసం సంవత్సరాలుగా కష్టపడి, చదువు, జీవన స్థితి మెరుగుపడాలని విదేశాలకు పంపించాం. కానీ ఇలాంటివి అకస్మాత్తుగా మారిపోతే మేము ఏం చేయాలి?" అని ఒక తండ్రి వేదన వ్యక్తం చేశారు. కొంతమంది తల్లిదండ్రులు ఇప్పటికే లీగల్ సలహాలు తీసుకోవడానికి అమెరికా ఇమిగ్రేషన్ న్యాయవాదులను సంప్రదిస్తున్నట్లు తెలిసింది.ఈ కొత్త నిబంధనలు అమల్లోకి వస్తే, గొల్లపల్లి మండలంతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న వలస భారతీయ కుటుంబాల భవిష్యత్తు మార్గాన్ని గణనీయంగా ప్రభావితం చేసే అవకాశం ఉంది. తల్లిదండ్రులు, విద్యార్థులు, ప్రభుత్వాలు, సంఘాలు సమన్వయంతో స్పందిస్తేనే ఈ సమస్యకు తగిన పరిష్కారం దొరకనుంది అని ప్రజా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# ముత్యంపేట చక్కెర ఫ్యాక్టరీని తొందరగా తెరిపించాలి

**-మంత్రి శ్రీధర్ బాబుకు విజ్ఞప్తి చేసిన జువ్వాడి కృష్ణారావు**



**కోరుట్ల ఆగస్ట్ 13 ప్రజాజ్యోతి ప్రతినిధి:** గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మూసివేసిన కోరుట్ల నియోజకవర్గంలోని ముత్యంపేట చక్కెర ఫ్యాక్టరీని తొందరగా తెరిపించాలని కోరుతూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు బుధవారం ఐటీ, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు విజ్ఞప్తి చేశారు. ఈ సినిమా మేరకు జగిత్యాల జిల్లా కేంద్రానికి వచ్చిన రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ ప్రాంతంలో చెరుకు దిగుబడి ఎక్కువగా ఉంటుంది కాబట్టి మిగతా ప్రాంతాల ఫ్యాక్టరీలతో కాకుండా ఈ క్రషింగ్ సీజన్లో ముత్యంపేట ఫ్యాక్టరీ ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. గత ప్రభుత్వం చక్కెర కర్మాగారంపై చేసిన 180 కోట్ల రూపాయల అప్పును చెల్లించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి, కోరుట్ల మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, తిరుమల గంగాధర్, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మేకల నరసయ్య, అంతడుపుల నర్సయ్య, తెడ్డు విజయ్ తదితరులు ఉన్నారు.

# కోరుట్ల కోట బురుజులను రక్షించాలి

**నిజామాబాద్ ఎం పి ధర్మపురి అరవింద్ ను కోరిన వామపక్ష ప్రజాసంఘాల నాయకులు**



**కోరుట్ల ఆగస్ట్ 13 ప్రజాజ్యోతి ప్రతినిధి:** చారిత్రక నేపథ్యం వున్న కోరుట్ల కోట బురుజులు కోనేరు వాటి స్థలాలు అన్యాక్రాంతం అవుతూ కబ్జాదారుల కబంధహస్తల్లో బందీ అవుతున్నాయని వాటిని రక్షించాలని కోరుతూ నిజామాబాద్ ఎం పి ధర్మపురి అరవింద్ ను తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్, సిపిఐ, సిపిఎం, న్యూడెమోక్రసీ, అంబేద్కర్ సంఘాల జిల్లా నాయకులు చెన్న విశ్వనాథం, చింత భూమేశ్వర్, తిరుపతి నాయక్, భూపెల్లి నగేష్ లు కలిసి విజ్ఞప్తి చేశారు. బుధవారం నిజామాబాద్ లోని ఎం పి నివాసంలో ఎంపీ ధర్మపురి అరవింద్ ను కలిసిన నాయకులు కోరుట్ల కోట బురుజులు వాటి పుర్వాపరాలు స్థలాల రక్షణకై అనేక రకాలుగా తాము పోరాటాలు చేస్తున్నప్పటికీ లక్ష్యం నేరవేరడం లేదని వివరించారు. కొందరు స్థానిక నాయకులు రియల్టర్లతో కుమ్మక్కై దసరా ఉత్సవాలలో అనవాయితిగా వస్తున్న దుర్గాదేవి మహిషాసుర వద స్థలంతో పాటు కోట బురుజులను, కోనేరును అనుకొని వున్న స్థలాలను పాత జివోల స్థానంలో కొత్త జివోలు తీసుకవచ్చి భూములను అమ్మేసి భవిష్యత్తులో బురుజులు భూస్థాపితం చేయాలనే కుట్ర చేస్తున్నారని వాటిని తమరే కాపాడాలని స్థానిక పార్లమెంట్ సభ్యులుగా, కోరుట్ల మనవడిగా పట్టణ ప్రజలకు న్యాయం చేయాలని కొత్త జివోలను రద్దు చేసి బురుజుల స్థలాల్లో నూతన మార్కెట్, అహ్లాదకరమైన పార్కును ఏర్పాటు చేయాలని ఎం పి అరవింద్ ను కోరారు. ఈవిషయంలో ఎంపీ సానుకూలంగా స్పందించారని పురవస్తు శాఖతో పాటు సంబందిత అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు కోట బురుజుల పరిరక్షణ సమితి నాయకులు తెలిపారు.

# ఆగస్టు 21 లోపు ప్రీ - ప్రైమరీ ఇన్ స్ట్రక్టర్, ఆయా పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), ఆగస్టు -13:** ఆగస్టు 21 లోపు ప్రీ - ప్రైమరీ ఇన్ స్ట్రక్టర్, ఆయా పోస్టులకు తాత్కాలిక ప్రాతిపదికన పని చేయుటకు ఆసక్తిగల వారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి బుధవారం ఒక ప్రకటనలో కోరారు.తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పెద్దపల్లి జిల్లాలో 2025-26 విద్యా సంవత్సరానికి 46 ప్రీ ప్రైమరీ పాఠశాలలు ప్రారంభించడానికి చర్యలు చేపట్టామని అన్నారు. ప్రీ ప్రైమరీ పాఠశాలలో తాత్కాలికంగా 10 నెలల గౌరవ వేతనానికి పని చేయుటకు ప్రీ - ప్రైమరీ ఇన్ స్ట్రక్టర్, ఆయా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని డీ.ఈ.ఓ తెలిపారు.ప్రీ - ప్రైమరీ ఇన్ స్ట్రక్టర్ పోస్టుకు అభ్యర్థి ఇంటర్మీడియట్ , ఆయా కు 7వ తరగతి ఉత్తీర్ణత సాధించాలని, అభ్యర్థులకు 18 నుంచి 44 సంవత్సరాల వయసు కలిగి ఉండాలని, ఎస్సీ, ఎస్టీ బీసీ, ఈ.డబ్ల్యు.ఎస్ కు 5 సంవత్సరాల, దివ్యాంగులకు 10 సంవత్సరాల , మాజీ సైనికులకు 3 సంవత్సరాల వయసు సడలింపు ఉంటుందని అన్నారు. అభ్యర్థుల ఒకే నివాసం, హెబిటేషన్ మండలం పెద్దపెల్లి జిల్లా ప్రాధాన్యత క్రమంలో ఎంపిక ఉంటుందని అన్నారు. విద్యార్హతలు గల అభ్యర్థులు తమ యొక్క దరఖాస్తుతో పాటు సంబంధిత సర్టిఫికెట్లను సంబంధిత స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లకు ఆగస్టు 21 లోపు సమర్పించాలని విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కోరుట్ల పోలీస్ ఆధ్వర్యంలో "మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ"



**కోరుట్ల ఆగస్ట్ 13 ప్రజాజ్యోతి ప్రతినిధి:** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు "నషా ముక్త్ భారత్ అభియాన్" లో భాగంగా బుధవారం కోరుట్ల పోలీస్ ఆధ్వర్యంలో పట్టణంలోని సుమారు 200 మంది విద్యార్థులు, ప్రజలు, యువతి యువకులతో మాస్ గాధరింగ్ చేసి కార్గిల్ చౌరస్తా వద్ద "మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ" చేయించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల సీఐ బి.సురేష్ బాబు, ఎస్సై చిరంజీవి, తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


# గణేశ నవదుర్గా మండలి కార్యవర్గ ప్రమాణ స్వీకారం



**కోరుట్ల ఆగస్ట్ 13 ప్రజాజ్యోతి ప్రతినిధి:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని త్రిశక్తి మాత దేవాలయంలో బుధవారం గణేశ నవదుర్గా మండలి కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్నికల అధికారి దగ్గుల నర్సయ్య నూతన కార్యవర్గంతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా గణేశ నవదుర్గా మండలి అధ్యక్షులు కటుకం గణేష్ మాట్లాడుతూ అందరి సహకారంతో సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. గౌరవ అధ్యక్షులు కట్ట నారాయణ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సభ్యులు ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటూ ఆలయ అభివృద్ధి, సంఘ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా మండలి అధ్యక్షులు కటుకం గణేష్, ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మామిడిపల్లి రమేష్, కోశాధికారిగా అడువాల ప్రభాకర్, ఎన్నికల అధికారి దగ్గుల నర్సయ్య, సహాయ ఎన్నికల అధికారులు సంకు అశోక్, కటుకం గంగారాం, భోగ రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సిగ్నల్ లేక ఫోను రాదు.. ఫోను కాల్ పోదు..

**బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ తో ఇబ్బంది పడుతున్న మండల ప్రజలు..**



**ముత్తారం ఆగస్టు,13(ప్రజా జ్యోతి)** మండలంలోని ప్రజలు బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ అందకపోవడం వల్ల మండల పరిసర ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ముత్తారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో బిఎస్ఎన్ఎల్ టవర్ ఉన్నప్పటికీ సిగ్నల్ ఏ మాత్రం రావడం లేదు. బిఎస్ఎన్ఎల్ కనెక్షన్ తీసుకున్న వాళ్లకి సిగ్నల్ రాక ఇబ్బందులు పడుతున్నమని అధికారులకు ఫోన్ చేద్దామని చేస్తే ఫోన్ అధికారులకు కలవడం లేదని దీనివల్ల ఓటిపిల కోసం, సంబంధిత ఉద్యోగులకు ఫోన్ చేయాలంటే కూడా బిఎస్ఎన్ఎల్ కావడంతో సిగ్నల్ పూర్తిగా రాకపోవడం వలన తీవ్ర ఇబ్బంది పడుతున్నారని బి ఎస్ ఎన్ ఎల్ సిమ్ము కనెక్షన్ తీసుకున్న వారు. కనెక్షన్తో సతమవుతమవుతున్నట్లు తెలిపారు. మరియు విద్యుత్ లేని సమయంలో మొత్తానికి ఒక్క పాయింట్ సిగ్నల్ రావడం లేదు దీనిపై సంబంధిత ,అధికారులు స్పందించి సిగ్నల్ సరిగ్గా వచ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు..

## సినిమా రంగం/ వినోద రంగంలో స్వల్ప కాలిక నైపుణ్య కోర్సులు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ప్రతి కోర్సు కు 25 వేల ఫీజు, హాస్టల్ ఫీజు 20 వేలు**

**ఆసక్తిగల అభ్యర్థులకు జిల్లా యంత్రాంగం నుంచి కొంత సబ్సిడీ అందుతుంది**

**3 నెలల పాటు నైపుణ్య శిక్షణ, ప్రతి బ్యాచ్ లో 25 సీట్లు**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), ఆగస్టు -13: సినిమా/వినోద రంగంలో స్వల్ప కాలిక నైపుణ్య కోర్సులు అందిస్తున్నామని ఆసక్తి గల వారు జిల్లా ఉపాధి అధికారి కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో కోరారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో 3 నెలల పాటు సినిమాటోగ్రఫీ, వీడియో ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్, డబ్బింగ్ అండ్ వాయిస్ ఓవర్ స్కిల్, డిజిటల్ డిజైన్ %డ% సోషల్ మీడియా మేనేజ్మెంట్ కోర్సులలో నైపుణ్య శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి కోర్స్ కు 10వ తరగతి ఉత్తీర్ణత ఉండాలని అన్నారు. 3 నెలల పాటు జరిగే కోర్సు కు 25 వేల రూపాయల ఫీజు , 20 వేల రూపాయల హస్టల్ ఫీజు ఉంటుందని, హైదరాబాద్ కొండాపూర్ లోని న్యాక్ అకాడమీలో శిక్షణ ఉంటుందని అన్నారు. ఈ కోర్సులు పూర్తి చేసిన వారికి మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని, కోర్సుపట్ల ఆసక్తి గలవారు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మొదటి అంతస్తులో రూమ్ నెంబర్ 225 లో గల జిల్లా ఉపాధి అధికారి కార్యాలయంలో సంబంధిత ధృవ పత్రాలతో తమ పేర్లు నమోదు చేసుకోవాలని , కోర్సు పట్ల ఆసక్తిగల అభ్యర్థులకు ఫీజు లో కొంత భాగం కలెక్టరేట్ నిధుల నుంచి సబ్సిడీ కింద అందించడం జరుగుతుందని ఆ కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**ఎస్ ఐ కే.రాహుల్ రెడ్డి.**

**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు13 (ప్రజాజ్యోతి):** విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని ఎల్లారెడ్డిపేట ఎస్ ఐ కే.రాహుల్ రెడ్డి తెలిపారు.నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో విద్యార్థులతో మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని,డ్రగ్స్ నిరోధానికి తాము కూడా కృషి చేస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. మాదకద్రవ్యాల వినియోగం,విక్రయం నకు సంబంధించి పోలీసులకు సమాచారం అందించి డ్రగ్స్ మహమ్మారి నిరోధానికి విద్యార్థులు, వారితల్లి దండ్రులు,కుటుంబసభ్యులు,విద్యార్థుల స్నేహితులు కృషి చేయాలని ఎస్ ఐ సూచించారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట పోలీస్సిబ్బంది,పాఠశాలప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన సదస్సు

**జమ్మికుంట, ఆగస్టు13( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణంలోని గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులకు జమ్మికుంట ఎక్సైజ్ సీఐ మాధవి లత ఆధ్వర్యంలో డ్రగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ... డ్రగ్స్ కు యువత బానిస అవుతే వారి జీవితం సర్వనాశనం అవుతుందన్నారు. ఉన్నత లక్ష్యం తో చదవాలని తెలిపారు. తల్లిదండ్రుల ఆశయాలను నిర్వీర్యం చేయకుండా ఉన్నతంగా ఎదగాలని అన్నారు. డ్రగ్స్ ఎవరైనా వాడినట్లైతే సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ వి పెద్దన్న, ఎండి ఫయాజుద్దీన్, శైలజ ప్రిన్సిపల్ కుమారస్వామి, అధ్యాపకులు రాగశ్రీ, అంజిబాబు, రమేష్, సాగర్, విద్యార్థులు పాల్గొన్నారు.




# టాస్క్ కోర్సుల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**డీగ్రీ, ఇంజనీరింగ్ ముగిసిన విద్యార్దులు టాస్క్ కోర్సులలో నమోదు చేసుకోవాలి**

**టామ్ కామ్ ద్వారా విదేశాలలో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకొవాలి**

**యువతకు ఉపాధి కల్పన పై డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ లతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), ఆగస్టు-13:-

జిల్లాలో ఉన్న ప్రాంతీయ టాస్క్ సెంటర్ ద్వారా అందించే కోర్సుల పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష యువతకు ఉపాధి కల్పన పై డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మన జిల్లాలో డిగ్రీ ఇంజనీరింగ్ వివిధ వృత్తి కోర్సులు చదివే విద్యార్థులకు మంచి ఉపాధి అవకాశాలు లభించేలా వారికి అవసరమైన వివిధ నైపుణ్యాలలో శిక్షణ అందించేందుకు ప్రాంతీయ టాస్క్ సెంటర్ ద్వారా వివిధ కోర్సులు ఉచితంగా అందిస్తున్నామని అన్నారు. పెద్దపల్లి టాస్క్ కేంద్రంలో శిక్షణ పొందిన విద్యార్థులకు మల్టీ నేషనల్ కంపెనీల నుంచి 3 నుంచి 7 లక్షల ప్యాకేజీలతో ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. ఆగస్టు 2025 నెలలో టాస్క్ కేంద్రం నుండి నూతనంగా 7 విద్యార్థులకు ఆఫర్ లెటర్స్ వచ్చాయని అన్నారు.పెద్దపల్లి ప్రాంతీయ టాస్క్ సెంటర్ లో డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన నిరుద్యోగ యువత యువకులకు వివిధ కోర్సులలో శిక్షణ ఉచితంగా అందించి ఉద్యోగ అవకాశాలు కూడా చూపించడం జరుగుతుందని అన్నారు. టాస్క్ కోర్సుల పట్ల డిగ్రీ ,ఇంజనీరింగ్ కళాశాలలో చదివి విద్యార్థులకు అవగాహన ఉండేలా ప్రిన్సిపల్స్ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు. టామ్ కామ్ ద్వారా విదేశాలలో వివిధ ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని, వీటిని మనం జిల్లాలో అర్హత కల్గిన నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. యువతకు నాణ్యమైన ఉపాధి అవకాశాలు సృష్టించేందుకు అవసరమైన నైపుణ్య శిక్షణ కోసం నిధులు, లాజిస్టిక్స్ ఇతర సౌకర్యాల కల్పనకు జిల్లా కలెక్టరేట్ నుంచి సంపూర్ణ సహకారం అందిస్తామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధి అధికారి తిరుపతి రావు, ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, టాస్క్ సిబ్బంది కౌసల్య, గంగ ప్రసాద్, డిగ్రీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్స్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆగస్టు 26న విదేశాల్లో ఉపాధి అవకాశాల పై కలెక్టరేట్ లో అవగాహన సదస్సు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ఆసక్తి గల నిరుద్యోగులు ఆగస్టు 26 అవగాహన సదస్సు సద్వినియోగం చేసుకోవాలి**

**టామ్ కామ్ ఉపాధి అవకాశాల పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి), ఆగస్టు-13:-


ఆగస్టు 26న విదేశాల్లో ఉపాధి అవకాశాల పై కలెక్టరేట్ లో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఓవర్సీస్ మాన్పవర్ కంపెనీ లిమిటెడ్ (%టీవీజూవీ%) ద్వారా రాష్ట్ర యువతకు సురక్షితమైన చట్టబద్ధమైన విదేశీ ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతుందని అన్నారు. టామ్ కామ్ విదేశీ నియామకదారులతో అనుసంధానం చేసి, అవసరమైన డాక్యుమెంటేషన్, శిక్షణ, ప్లేస్మెంట్ వంటి సదుపాయాలు అందిస్తోందని కలెక్టర్ తెలిపారు.జపాన్ లో ప్రస్తుతం నర్సింగ్ కేర్ (?14%-%16 లక్షలు వార్షిక ప్యాకేజ్), జర్మనీ లో ఎలక్ట్రిషియన్ ( ?32.76%-% 34.80 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఇజ్రాయెల్ లో కన్స్ట్రక్షన్ వర్కర్: (?19.20 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఫిజీ %-% ఫిట్టర్ / ఎలక్ట్రిషియన్ / సర్వీస్ టెక్నీషియన్ ( ?6%-%10 లక్షలు వార్షిక ప్యాకేజ్)గ్రీస్ %-% హౌస్కీపింగ్ / వెయిటర్ / ఎలక్ట్రిషియన్ / మేసన్ (?12 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఇతర అవకాశాలు పోర్చుగల్, యుఏఈ దేశాల్లో అందుబాటులో ఉన్నాయని అన్నారు.ఆగస్టు 26న పెద్దపల్లి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటలకు టామ్ కామ్ ద్వారా విదేశాలలో ఉపాధి అవకాశాల పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఆసక్తి గల అభ్యర్థులు తమ సందేహాలను నివృత్తి చేసుకొని టామ్ కామ్లో నమోదు చేసుకోవాలని కలెక్టర్ కోరారు .టామ్కామ్కి దరఖాస్తు చేసుకోవడానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జనరల్ మేనేజర్, జిల్లా పరిశ్రమల కేంద్రం, గది నం. 231 ఆగస్టు 26 వరకు సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




## పలు వివాహ వేడుకలకు హాజరైన కేటీఆర్

**తంగళ్ళపల్లి ఆగస్టు 13: (ప్రజా జ్యోతి)**

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ బుధవారం సిరిసిల్ల జిల్లాను పర్యటించారు. పర్యటనలో భాగంగా తంగళ్ళపల్లి మండలం రామన్న పల్లె గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆత్మకూరు యాదగిరి (చంటి యాదవ్) కూతురు, వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య,పాక్స్ చైర్మన్ బండి దేవదాస్, తంగళ్ళపల్లి మండల పార్టీ అధ్యక్షుడు గజబింకర్ రాజన్న, మాజీ జిల్లా సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు, మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య, మాజీ సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు వలకొండ వేణుగోపాల్ రావు, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మీరల భాస్కర్ యాదవ్,జక్కుల నాగరాజు, సురభి నవీన్ రావు,బండి దేవేందర్ యాదవ్,జక్కుల రవీందర్,కొయ్యడ రమేష్,అమర్ రావు, ఆసాని శ్రీకాంత్ రెడ్డి, కురుమ రాజు, జవహర్ రెడ్డి, మోతే మహేష్, కడారి నవీన్ రెడ్డి, తంగళ్ళపల్లి మండల బిఆర్ఎస్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.



# సింగరేణిలో రాజకీయ జోక్యాన్ని సహించేది లేదు

**సర్క్యులర్ల అమలకు అడ్డుపడుతున్న ఐ ఎన్ టి యు సి**

**ఏఐటీయుసి అధ్యక్ష కార్యదర్శులు సీతారామయ్య,రాజ్ కుమార్**




**గోదావరిఖని , ఆగస్టు 13(ప్రజా జ్యోతి) :** సింగరేణిలో రాజకీయ జోక్యం విపరీతంగా పెరిగిపోయిందని,యాజమాన్యం రాజకీయ జోక్యాన్ని అరికట్టకుంటె సహించేది లేదని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అధ్యక్ష, కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య,కొరిమి రాజ్ కుమార్ తెలిపారు.బుధవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ యూనియన్ సెంట్రల్ ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణి కార్మికుల సంక్షేమం,హక్కుల సాధన కోసం గుర్తింపు సంఘం ఒక వైపు కృషి చేస్తుంటే,రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి చెందిన సొమ్మును ఇష్టానుసారంగా వాడుకుంటూ దారాదత్తం చేస్తుందని మండిపడ్డారు.గత ప్రభుత్వం రాజకీయ జోక్యం వల్ల సింగరేణికి రూ.19వేల కోట్ల పడ్డదని,ఆ బకాయి చెల్లించాలని ఏఐటియుసి అనేక పోరాటాలు చేసిందని గుర్తు చేశారు.2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సింగరేణి బకాయిలు బిఆర్ఎస్ ప్రభుత్వం వాడుకొని దుర్వినియోగం చేసిందని ఆరోపించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత విపరీత రాజకీయ జోక్యం చేసుకుంటుందని,దీంతో సింగరేణికి బొగ్గు,విద్యుత్తు వాడుకొని దాదాపు రూ.34 వేల కోట్ల బకాయి పడ్డదన్నారు.సింగరేణి బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకుండా గత బిఆర్ఎస్ ప్రభుత్వ విధానాలనే అవలంబిస్తూ సింగరేణికి తీరని నష్టం చేస్తుందని విమర్శించారు.సింగరేణిలో గుర్తింపు సంఘం గా గెలిచిన ఏఐటియుసి సమస్యల పరిష్కారం లో వైఫల్యం చెందిందని ఆరోపిస్తున్న ప్రాతినిధ్య కార్మిక సంఘం ఐఎన్టీయుసి సింగరేణికి రావాల్సిన రూ.వేల కోట్ల బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎందుకు ఇప్పించడం లేదని వారు ప్రశ్నించారు.ఐదు సంవత్సరాలుగా సింగరేణి లో జరగని స్ట్రక్చర్ సమావేశాలను గుర్తింపు సంఘం గా ఏఐటియుసి గెలిచిన తరువాత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రెండు సార్లు స్ట్రక్చర్ సమావేశాలు జరిగాయని,అందులో కొన్ని సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యం అంగీకరించిందని,వాటిని అమలు కోసం సర్క్యులర్ లు జారీ చేయకుండా యాజమాన్యం తో ఐఎన్టీయుసి కుమ్మక్కై అడ్డుకుంటూ తమ యూనియన్ ను బద్నాం చేస్తుందని వారు ఆగ్రహ వ్యక్తం చేశారు.సింగరేణి యాజమాన్యం ఇప్పటికేనా స్ట్రక్చర్ సమావేశాల్లో అంగీకరించిన సమస్యలపై వెంటనే సర్క్యులర్ లు జారీ చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం సింగరేణిలో రాజకీయ జోక్యం లేకుండా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.లేనిపక్షంలో సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.ఈ సమావేశంలో నాయకులు మిర్యాల రంగయ్య,ఎల్ ప్రకాష్,వై.వి.రావు,మడ్డి ఎల్లా గౌడ్,ముస్కె సమ్మయ్య,వీరభద్రం పాల్గొన్నారు.

# విద్యార్థుల గ్రహణ శక్తి పెరిగేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పై అధికారులు దృష్టి సారించాలి**

**పెద్దపల్లి మండలం నిమ్మపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రైమరీ స్కూల్, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), ఆగస్టు-13:-** విద్యార్థుల గ్రహణ శక్తి (కాంప్రహెన్షన్) స్కిల్ పెరిగేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం పెద్దపల్లి మండలం నిమ్మపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రైమరీ స్కూల్, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలలోని 4వ తరగతి పిల్లల ఇంగ్లీష్ రీడింగ్ స్కిల్స్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పాఠశాలలో పిల్లలు బాగా చదువుతున్నారని, కాని చదవింది అర్థం చేసుకోవడంలో కొంత వెనుకబడి ఉన్నారని, పిల్లలకు చదివింది అర్థమయ్యేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని, విద్యార్థులకు గ్రహణ శక్తి పెరిగేలా చూడాలని అన్నారు.పిల్లలకు చదవడం, రాయడం వంటి ప్రాథమిక విద్యా ప్రమాణాల పెంపు పై దృష్టి సారించాలని అన్నారు. పాఠశాలలో డ్యూయల్ డెస్క్ ఏర్పాటు, వాల్ రైటింగ్, కిచెన్ మరమ్మత్తు ప్రతిపాదనలు తయారు చేసి అందించాలని , అవసరమైన నిధులు మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. అనంతరం నిమ్మపల్లి గ్రామంలో నిర్మాణం అవుతున్న ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ తనిఖీ చేశారు. పైలట్ గ్రామంలో 140 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, ఇప్పటివరకు కేవలం 45 ఇండ్లు మాత్రమే గ్రౌండ్ కావడానికి గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు. లబ్ధిదారులతో చర్చించి ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా ప్రారంభమయ్యేలా చూడాలని కలెక్టర్ ఎంపీడీఓ ను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతున్న లబ్ధిదారులతో కలెక్టర్ ఇంటరాక్ట్ అయ్యారు. ఇంటి నిర్మాణానికి సంబంధించి చెల్లింపులు సకాలంలో అందుతున్నాయని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. పేమెంట్ పడుతున్నాయి .ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పీడీ హౌసింగ్ రాజేశ్వర్, హెడ్ మాస్టర్ సతీష్, పెద్దపల్లి ఎంపీడీఓ వెంకటేశం, పంచాయతీ రాజ్ ఏఈ నరేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎట్టకేలకు బాహుబలి మోటార్ల ద్వారా నీటి విడుదల

**- వారం రోజులపాటు నీటి విడుదల కొనసాగుతాయన్న అధికారులు**

**- వర్షం వ్యక్తం చేస్తున్న స్థానిక రైతులు**




**రామడుగు, ఆగస్టు13,( ప్రజా జ్యోతి) :** ఎట్టకేలకు బాహుబలి మోటార్ల ద్వారా అధికారులు నేటి విడుదల బుధవారం ప్రారంభించారు. రామడుగు మండలంలోని లక్ష్మీపూర్ గాయత్రి పంప్ హౌస్ ద్వారా మూడు బాహుబలి పంపులను ఆన్ చేసి ఎల్లంపల్లి జలాలను గ్రావిటీ కాలువలోకి ఎత్తిపోస్తున్నట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు.అలాగే ఒక్కో మోటారు ద్వారా 3150 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు డి ఈ రాంప్రదీప్ తెలిపారు.అలాగే మూడు మోటార్ల ద్వారా నీటిని ఎత్తిపోసి మధ్య మానేరుకు తరలిస్తున్నట్లు తెలిపారు.ఈ నీరు గ్రావిటీ కెనాల్ ద్వారా వరద కాలువ 110 కిలోమీటర్ల పాయింట్ వద్ద చేరుకొని అక్కడి నుండి బోయినపల్లి మండలం మీదుగా కొదురుపాక వద్ద నిర్మించిన మిడ్ మానేరు ప్రాజెక్టుకు నీటిని తరలిస్తున్నట్లు డి ఈ తెలిపారు.ప్రస్తుతం గోదారి ఎగువన భారీ వర్షాలు పడడంతో గోదావరిలో వరద నీటి ప్రవాహం ఎక్కువైనందున ఎల్లంపల్లి జలాలను అధికారులు ఎట్టకేలకు వదిలారు.ఎల్లంపల్లి జలాలను పంప్ హౌస్ ద్వారా విడుదల చేయడంతో స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఇట్టి నీటి విడుదల వారం రోజులపాటు కొనసాగుతాయని ఇరిగేషన్ అధికారులు తెలిపారు.నీటి విడుదలపై గతంలో సైతం ప్రతిపక్షాలు నిరసనలు చేసిన విషయం తెలిసిందే.

# మిల్ట్రీ సైనికుల వల్లనే భారతదేశం సుభిక్షంగా ఉంటుంది

**బిజెపి మండల అధ్యక్షుడు చిలువేరి సంపత్ కుమార్**



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 13:**కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో తిరంగా యాత్ర కార్యక్రమాన్ని అంబేద్కర్ విగ్రహం నుండి ప్రభుత్వ పాఠశాల మీదుగా బస్టాండ్ వరకు నిర్వహించారు ఈ యాత్రలో జాతీయ పతాక జెండాను ప్రదర్శించారు ఈ కార్యక్రమం ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు దేశభక్తిని చాటారు ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ నెంబర్ ఉప్పుల కుమార్ మండల ప్రధాన కార్యదర్శి గరిడే కిషన్ మండల ఉపాధ్యక్షులు పిల్లల మల్రి రాములు మండల కార్యదర్శి కొత్తగట్టు నాగరాజు నాయకులు ఈ ఆట నరేష్ చొప్పరి సదానందం సిరిపురం రమేష్ సముద్రాల శ్రీనివాస్ రాగుల రాజ్ కుమార్ నామని రవీందర్ సంపంగి తిరుపతి దుస్సా సాయి చిర్లంచ తిరుపతి కారుపాకల శంకర్ బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ నగరంలో నిర్వహించే బిసి కథన బేరి వాయిదా

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఆగస్టు 13:** ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో తేదీ 14, 15, 16, మరియు 17 తారీఖులలో అతి భారీ వర్షాలు పడే అవకాశమున్నట్లు ప్రభుత్వ వాతావరణ శాఖ సూచనలు మేరకు ప్రభుత్వ ముందస్తు హెచ్చరికల దృష్టి యందుంచుకుని నేడు భారత రాష్ట్ర సమితి పూర్వపు జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన బిసి కథన బేరి వాయిదా వేయడం జరిగిందని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి బుధవారం ఒక ప్రాంతంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తదుపరి వాతావరణం అనుకూలించిన తర్వాత నిర్వహించబడుటకు తేదీ నిర్ణయించుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.. కావున భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు, బీసీ నాయకులు అభిమానులు గమనించాలని కోరారు.

## మాదక ద్రవ్యాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

**పెద్దపల్లి ఎస్పై రవళి**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఆగస్టు 13: మాదక ద్రవ్యాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పెద్దపల్లి ఎస్పై రవళి అన్నారు. బుధవారం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో పెద్దపల్లి మదర్ థెరిస్సా ఇంజినీరింగ్ కాలేజీలో మత్తు వదలరా సోదర వ్యసనాలకు లోను కాకు అనే నినాదంతో సోదర బంధం రాఖీల కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి పెద్దపల్లి ఎస్పై ఎస్పై రవళి హాజరై సంబంధిత పోస్టర్ ను ఆవిష్కరించారు . అనంతరం ఎస్పై మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ బి. స్వర్ణలత మాట్లాడుతూ నేటి యువత తమ వంతు బాధ్యతగా డ్రగ్స్ రహిత సమాజాన్ని కొరకు కృషి చేయాలని సూచించారు. అదే విధంగా కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల ఐసీపీస్ వెంకటస్వామి, శ్యామల మాట్లాడుతూ మహిళ ల హక్కులు, అంగన్వాడీ సేవలు, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు, సఖి సేవలు, టోల్ ఫ్రీ నెంబర్స్, ఉన్నత విద్యా, లింగ వివక్షత, మరియుపోకసో చట్టం, బాల సదనం సేవలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, పోలీసు సిబ్బంది, డి-అడిక్షన్ సిబ్బంది, ఐసిపిఎస్ సిబ్బంది మరియు 300కి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.



## చెత్త సేకరణపై విద్యార్థులకు పోటీలు

**బహుమతులు అందించిన మున్సిపల్ కమిషనర్**

జమ్మికుంట, ఆగస్టు13 ( ప్రజాజ్యోతి ): జమ్మికుంట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు వాతావరణంలో వచ్చే మార్పులు, చెత్త సేకరణపై విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ... తడి చెత్తతో ఎరువులను తయారు చేస్తున్నామని, పొడి చెత్త అంటే ప్లాస్టిక్ బాటిళ్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను వేరు చేయడానికి సంఘ సభ్యులు 10 మంది ఉన్నారని, వారికి కూడా అక్కడ జీవనోపాధి లభిస్తుందని ఆయన తెలిపారు. చెత్త సేకరణలో ప్రతి ఒక్కరు విధిగా చెత్తను వేరు చేయాలని ఆయన విద్యార్థులకు వివరించారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బ్యాగ్ లు, పెన్నులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది ఈఈ శ్రీ కాంత్ పలువురు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

తంగళ్ళపల్లి ఆగస్టు 13:(ప్రజా జ్యోతి):తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మకాలనీలో పర్యటించిన డిస్ట్రిక్ట్ రాపిడ్ రెస్పాన్స్ టీం .సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇంటింటా సర్వే చేసిన డిస్ట్రిక్ట్ రాపిడ్ రెస్పాన్స్ టీం మరియు తంగళ్ళపల్లి పీహెచ్సీ ఆశ మరియు పార మెడికల్ సిబ్బంది.ఇంటింటా ఫీవర్ కేసుల గురించి ఆరా తీసి రాపిడ్ టెస్టులను నిర్వహించారు.డ్రై డే నిర్వహించి మురికి కాలువల్లో ఏబీఈం స్ప్రే చేయించిన సిబ్బంది.వీరి వెంట రాపిడ్ టీం సభ్యులు రాజు,రాజేందర్,మరియు తంగళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి హెచ్వీ ప్రమీల ,సతీష్, ఏఎన్ఎం జ్యోతి , గ్రామ పంచాయతీ కార్యదర్శి అనూష,మరియు ఆశా వర్కర్లు సిబ్బంది పాల్గొన్నారు.



# భారీ వర్షాల దృష్ట్యా రానున్న 72 గంటలు హై అలర్ట్

**అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు**

**పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్**

**అత్యవసర సమయాల్లో డయాల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్కు సమాచారం అందించండి**




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఆగస్టు 13: రానున్న 72 గంటల పాటు రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని, వాతావరణ శాఖ సూచించిందని, భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కమిషనరేట్ పరిధిలోని ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీసు యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలియజేసారు. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే, స్థానిక పోలీస్ అధికారులకు లేదా డయల్ 100కి ఫోన్ చేసి పోలీసు వారి సహాయం పొందగలరని తెలిపారు. అధికారుల సూచనలను పాటిస్తూ పోలీసు వారికి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.**భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు ఈ జాగ్రత్తలు తీసుకోవాలి:**??రాగల 72 గంటల్లో పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది కావున ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదని సీపీ తెలిపారు.?? వర్షాలు కురుస్తున్నందున రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజల భద్రత మరియు ప్రాణ రక్షణ ను దృష్టిలో పెట్టుకొని డ్యామ్స్ మరియు పర్యాటక ప్రాంతాలను తాత్కాలికంగా మూసివేయడం జరిగింది అని సాధారణ పరిస్థితి వచ్చే వరకు అక్కడికి ఎవరు ప్రజలు వెళ్లకూడదని సూచించారు.??రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పాట్లతో ముందస్తుగా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని ప్రజలు పోలీసు వారి సూచనలు సలహాలు పాటిస్తూ సహకరించాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.?? ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు,కాలువలు,నదులు, రిజర్వాయర్లు,చెరువుల వద్దకు వెళ్ళరాదు.?? చెట్ల కింద, పాడైన భవనాలు కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదు. విద్యుత్ స్థంభాలు, ట్రాన్స్ఫార్మర్స్ ముట్టుకోరాదు. ??ఎవ్వరు కూడా ఎట్టిపరిస్థితుల్లో కూడా చెరువులోకి, నాలాలు, డ్యామ్స్, వాటర్ ఫాల్స్ లేదా చేపల వేటకు గాని వెళ్ళరాదు. అత్యవసరమైతేనే ఇంటి నుండి బయటకు రావాలి.?? స్థానిక రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ, విద్యుత్, ఆర్%డ%బి, వైద్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడైనా రోడ్ల పై వరద ఉధృతితో రోడ్లు తెగిపోయినా, ఉధృతంగా ప్రవహించినా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లకుండా, రెండు దిక్కులా ప్లాస్టిక్ కోన్స్,బారిగేడ్స్, హెచ్చరిక గల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింది.?? ప్రతి పోలీస్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు, కుంటల అలుగుల దగ్గర, ప్రధాన రహదారులపై ప్రవహించే వాగులు, వంకల దగ్గర నీటి ప్రవాహం గురించి ముందస్తు సమాచారం తెలుసుకొని , ప్రత్యేకంగా వెళ్లి పర్యవేక్షించి పోలీసు అధికారులు, సిబ్బంది అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు.??వరద నీటికి చెరువులు, కుంటలు నిండి చెరువు కట్టలు తెగి పోయే ప్రమాదం ఉంటుంది. కావున ప్రజలు అప్రమత్తంగా ఉండగలరు.??వాహనదారులు ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ప్రయాణించండి. వర్షానికి రోడ్లు కొట్టుకుపోయి , గుంతలు ఏర్పడి అందులో నీరు నిల్వ ఉండి ఆ గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురి అయ్యి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంది. కావున జాగ్రత్తగా, నెమ్మదిగా చూసుకొని ప్రయాణించండి.??వర్షాలకు కల్వర్టు, చిన్న చిన్న బ్రిడ్జి ల వద్ద నీరు ప్రవహిస్తున్నప్పుడు వాహనాలతో దాటడానికి సాహసం చేయరాదు అని సూచించారు.

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడానికి ఐక్యంగా పోరాడుదాం

**ఎస్ఐ క్రాంతి కుమార్**



ఇల్లందకుంట,ఆగస్టు13 ( ప్రజాజ్యోతి ): డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడానికి ఐక్యంగా పోరాడుదాం అని ఇల్లందకుంట ఎస్ఐ క్రాంతి కుమార్ అన్నారు. బుధవారం ఇల్లందకుంట చౌరస్తాలో ఎస్సై క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా చర్యల పై ప్రజలకు అవగాహన కల్పించారు. మండల పరిధిలో గంజాయి అక్రమ రవాణా సరఫరా చేసిన చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని కేసులు నమోదు చేసి, షీట్స్ ఓపెన్ చేసి పీడియాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ప్రజలచే డ్రగ్స్ నియంత్రణ ప్రతిజ్ఞ నిర్వహించారు. ప్రతిజ్ఞ లో భాగంగా నేను మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని, నేను డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తూ, నాతో పాటు ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ కొనుగోలు అమ్మకం అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని, నేను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేపించారు. గుడుంబా, గంజాయి, డ్రగ్స్ వినియోగించడం వల్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నట్లు తెలిపారు. యువత గంజాయి బారిన పడినట్లయితే సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ప్రయాణికులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుదాం

**తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామ్యం అవుదాం**

**మాదకద్రవ్య దుర్వినియోగం లేని సమాజాన్ని నిర్మించడానికి ఐక్యంగా పోరాడుదాం**

**రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి ), ఆగస్టు 13:** డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుదాం అని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. బుధవారం నాషా ముక్త్ భారత్ అభియాన్-2025 లో భాగంగా మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమం రామగుండం పోలీస్ కమీషనరేట్ కార్యాలయం లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా హాజరై అధికారులు, సిబ్బంది తో కలిసి మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..... రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిర్మూలన, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా తీసుకుంటున్న చర్యలలో భాగంగా మాదకద్రవ్య దుర్వినియోగం యొక్క దుష్ప్రభావాల గురించి విస్తృత అవగాహన కల్పించే లక్ష్యంతో దేశవ్యాప్తంగా నాషా ముక్త్ భారత్ అభియాన్ (%చీవీదీూ%)ను అమలు చేస్తోందని అన్నారు. ఈ అవగాహన ప్రచారం యొక్క 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నేడు రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో మాదకద్రవ్య దుర్వినియోగానికి వ్యతిరేకంగా పోలీస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, యువత, మహిళలు, ఉద్యోగులు మరియు ప్రజల నుండి విస్తృత భాగస్వామ్యాన్ని చేయాలనే ముఖ్య ఉద్దేశ్యంతో సామూహిక ప్రతిజ్ఞను నిర్వహించడం జరుగుతుంది అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా సరఫరా సాగుచేసిన చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని కేసులు నమోదు చేసి, షీట్స్ ఓపెన్ చేసి పీడియాట్ అమలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం ద్వారా మాదకద్రవ్య దుర్వినియోగం లేని సమాజాన్ని నిర్మించడానికి మన ఐక్య నిబద్ధతకు శక్తివంతమైన చిహ్నంగా ఉపయోగపడుతుంది అన్నారు. **సీపీ పోలీస్ అధికారులు సిబ్బందితో కలిసి మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ:**నేను మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని, నేను డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తూ, నాతో పాటు ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని, నేను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ ఏవో శ్రీనివాస్, యాంటీ నార్కోటిక్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, సిసిఆర్ బీ ఇన్స్పెక్టర్ సతీష్, పిసిఆర్ ఇన్స్పెక్టర్ రవీందర్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ బాబురావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు భీమేష్, శ్రీనివాస్, ఆర్ ఐ లు శ్రీనివాస్ వామనమూర్తి, సిపిఓ సూపరిండెంట్ లు ఇంద్రసేనారెడ్డి సందీప్, సంధ్య, వివిధ విభాగాలకు చెందిన ఎస్ఐలు, ఆర్ ఎస్ ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టల్స్కు నిత్యావసర సరుకులు నిలిపివేత

**-లక్షల రూపాయలు పెండింగ్-ఈఎండీ ఎలా కట్టాలి**

**-కొత్త టెండర్లు పిలవడం అమానుషం**




**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 13,(ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ నిత్యావసర సరుకులైన కూరగాయలు, పండ్లు, గుడ్లు, మాంసం నిలిపివేస్తున్నట్లు సప్లయిదారులు తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పలువురు అధికారులకు తమ గోడును వెల్లబుచ్చుకుని వినతి పత్రాలు సమర్పించారు. అనంతరం మీడియా విలేకరులతో మాట్లాడుతూ గత 5నెలలుగా నిత్యావసర సరుకులు సప్లయ్ చేసిన వాటికి లక్షల్లో బిల్లులు పెండింగ్ పెట్టారని కొత్త ఈఎండీ పాలసీతో డబ్బులు కట్టాలని ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. కనీసం ఈఎండీ ఫారాలు కొనడానికి కూడా డబ్బులు లేవని అన్నారు. కొత్త టెండర్ విధానాన్ని ప్రభుత్వం మానుకోని పాత టెండర్ విధానాన్ని కొనసాగించాలని కోరారు. కొత్త టెండర్లతో కార్పొరేట్ సంస్థలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసే అవకాశాన్ని కల్పించడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఏళ్ళ తరబడి ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తూ వందలాది కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నాయని హఠాత్తుగా కొత్త ఈఎండీ పాలసీ తీసుకవచ్చి కార్పొరేట్ సంస్థలకు అప్పజేప్పడంపై పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలతో పాటు చిన్న సన్నకార రైతుల పొట్ట కొడుతున్నా రని అన్నారు. కొత్త విధానాన్ని మానుకోని వెంటనే పాత పద్ధతినే అనుసరించి తమకే నిత్యావసర సరుకులను సంక్షేమ హాస్టల్లకు సప్లయ్ చేసే అవకాశాన్ని కల్పించాలని కోరారు. మెను ప్రకారం సప్లయ్ చేయడం ఎవరి వల్ల సాధ్యం కాదని అయినప్పటికి సీజనల్ పండే కూరగాయలు దూరప్రాంతాల నుండైనా సప్లయ్ చేస్తున్నామని అన్నారు. ధరలు కూడా కాలానుగుణంగా మారి హమాలీ ధరలు కూడా పెరగడం, ట్రాన్స్పోర్టు చార్జీలు, డీజిల్చార్జీలు పెరగడం వల్ల ధరలకు అనుగుణంగా పెంచి బిల్లులు చెల్లించి ఆదుకోవాలనీ టెండర్లు తమకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో నిత్యావసర సరుకులు పంపిణీని నిలిపి వేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనను కొనసాగిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సంక్షేమ హాస్టల్ కు నిత్యావసర సరుకుల సప్లయ్లో కొనసాగుతున్న టెండరాదారులు కె అమర్బాబు, జే వెంకటేష్, బి చిరంజీవి, మనోజ్ గౌడ్, కె శ్రీనివాస్రెడ్డి, బి అంజయ్య, జి నాగరాజు, బి రాజు, ఎండి సిద్దిక్ ఆలీ, ఎన్ శ్రీనివాస్, బి అనిల్, బి సంతోష్, జి రాజేందర్, జె శ్రీనివాస్, ఆర్ శంకర్, జె శ్రావన్కుమార్, కె హరీష్, బి కనకయ్య, బి కారుణ్య, జి రజిత, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ





**కొనరావుపేట:ఆగస్టు.13(ప్రజాజ్యోతి):**మండలం లోని పల్లిమక్త గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు నందగిరి భూమేష్ గౌడ్ కు తుంటి ఆపరేషన్ జరిగగా,జిన్న శ్రీకాంత్ కాలికి శస్త్రచికిత్స జరగగా ఇరువురిని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, సీనియర్ నాయకులు రాఘవరెడ్డి,సెస్ వైస్ చైర్మన్ తిరుపతి,ప్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు జిన్నా అనిల్,కిరణ్ గౌడ్,న%శీ%దగిరి రఘు,వంగల శ్రీనివాస్ ఎనగంటి కిషన్ చింతకుంట అనిల్ జాగిరి శ్రీనివాస్ చిద్రవేణి చందు మోకనపెల్లి భూమయ్య,చంద్రయ్య జిన్నా సాయికృష్ణ కదిరే బన్ని తదితరులు ఉన్నారు.

## మృతి చెందిన బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ

**కోనరావుపేట:ఆగస్టు.13(ప్రజా జ్యోతి):**







మండలం లోని సుద్దాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త సుమన్ నానమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆలాగే బిఆర్ఎస్ కార్యకర్త కుంటెల్లి రామస్వామి ఇటీవల ప్రమాదవశాత్తు బావిలో పడి మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను,బుధవారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు.అతని వెంట మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి,సింగిల్ విండో చైర్మన్ బండ నర్సయ్య,గ్రామశాఖ అధ్యక్షులు వంగాల శ్రీనివాస్, కొలనూరు సింగిల్ విండో వైస్ చైర్మన్ కాశావేణి మహేష్, కాదాసు అంజయ్య కచ్చకాయల మహేష్ ఆంజనేయులు,రవి,బాబు, నర్సయ్య,దిలీప్,తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ లో ఇద్దరు అంతర్ జిల్లా దొంగల అరెస్ట్

**32 తులాల బంగారం స్వాధీనం**







**కరీంనగర్ క్రైం, ఆగస్టు 13 ,ప్రజాజ్యోతి:**దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు అంతర్ జిల్లా దొంగలను కరీంనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు,బుధవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం వివరాలను వెల్లడించారు.కరీంనగర్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివేకానందపురిలోని రెండు అపార్ట్మెంట్లలో ఈ నెల 6వ తేదీన రాత్రి జరిగిన చోరీలకు సంబంధించి ఇద్దరు అంతర్ జిల్లా దొంగలు దినేష్ రాజ్ పురోహిత్(30),కొత్తోజు సందీప్ చారి(26),అరెస్ట్ చేసి వారి నుంచి చోరీకి గురైన దాదాపు 32 తులాల బంగారంలో కొంత భాగాన్ని స్వాధీనం చేసుకున్నట్లు కరీంనగర్ సీపీ గౌష్ ఆలం తెలిపారు.

## యూరియా కోసం రైతులకు తప్పని తిప్పలు

కొనరావుపేట: ఆగస్ట్.13(ప్రజా జ్యోతి): యూరియా కోసం రైతులకు తిప్పలు తప్పడం లేదు.కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలోని రైతు వేదిక వద్ద పల్లిమక్త,సుద్దాల గ్రామాల రైతులు యూరియా కోసం ఉదయం 4 గంటల నుంచి క్యూలో ఉన్నారు.యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తు అనేక పాట్లు పడుతుంటే అధికారులు మాత్రం ఎరువుల కొరత లేదని చెప్పడం విడ్డూరంగా ఉందని రైతులు వాపోయారు. పంటలు సాగు చేసి నెల రోజులు దాటుతున్న యూరియా కొరత మాత్రం తీరడం లేదని యూరియా బస్తాల కోసం గోదాముల వద్ద గంటల తరబడి క్యూలో ఉన్న ఎకరానికి ఒక బస్తకు మించి ఇవ్వడం లేదని మరికొందరికి ఆ ఒక్క బస్తా కూడా దొరకడం లేదని తెలిపారు. గోదాములకు మందు బస్తాలు వచ్చాయని తెలవగానే తెల్లవారుజామునే క్యూలో ఉంటున్నామని ఇలా రోజంతా క్యూలో ఉన్న అవసరంలో సగం బస్తాలు కూడా అందడం లేదని , ఒకవైపు యూరియా కొరత లేదని అధికారులు చెబుతున్న మాటలకు పొంతన లేకుండా పోయిందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా అధికారులు రైతులకు సరిపడా యూరియాను అందుబాటులో ఉంచాలని కోరారు.






## విద్యా బోధన సులభంగా చేయడానికి టీ ఎల్ ఎంవిధానం

### మండల విద్యాధికారి సిరిమల మహేష్

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 13:విద్యార్థులకు సులభంగా విద్య బోధన చేయడానికి టి ఎల్ ఎం విధానం ఎంతో దోహదపడుతుందని మండల విద్యాధికారి సిరిమల మహేష్ అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో నీ పాఠశాలలో బుధవారం రోజున ఉపాధ్యాయులు ఎఫ్ ఎల్ ఎన్ టి ఎల్ ఎం మేలా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమం సూపర్ లను ఆకట్టుకుంది తొలి మెట్టు కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు మండల స్థాయిలో గెలుపొందిన పదిమంది టిఎల్ఎం లను జిల్లా స్థాయిలకు పంపనున్నట్లు ఆయన వివరించారు ఈ కార్యక్ర మానికి న్యాయ నిర్ణేతలుగా ప్రధానోపాధ్యాయులు సునీత కోటేశ్వరరావు మధు వ్యవహరించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.




## ఇసుక టిప్పర్లను అడ్డుకున్న గ్రామస్తులు

కోనరావుపేట:ఆగస్టు.13(ప్రజా జ్యోతి): ఎలాంటి అనుమతులు లేకుండా ప్రాజెక్టు ఇసుకను అక్రమార్కులు అక్రమంగా రవాణా చేస్తున్నారు. కోనరావుపేట మండలం ధర్మారం శివారులోని మల్కాపేట రిజర్వాయర్ నుండి టిప్పర్ల ద్వారా ఇసుకను ప్రాజెక్టు పనుల పేరుతో అక్రమంగా రవాణా చేస్తూ ప్రైవేటుగా అమ్ముకుంటున్నారని మల్కాపేట గ్రామస్తులు టిప్పర్లను అడ్డుకున్నారు. పోలీసులకు, సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకుని ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న టిప్పర్ను తహసిల్దార్ ఆఫీస్ కు తరలించారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న టిప్పర్ పై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో వరలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఇసుక టిప్పర్ను పోలీస్ స్టేషన్కు తరలించామన్నారు. గత నాలుగు రోజులుగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని, ఒక టిప్పర్ గ్రామస్తులు అడ్డుకోవడంతో మరో టిప్పర్ ను గుట్టుచప్పుడు కాకుండా తరలించారన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక దొరకక లబ్ధిదారులు ఇబ్బందులు పడుతుంటే ప్రాజెక్టు ఇసుకను అక్రమంగా తరలిస్తున్న టిప్పర్లపై విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.



# ఆపరేషన్ సింధూర్ విజయం - జాతి విజయం

### బిజెపి పెద్దపల్లి పట్టణ శాఖ ఆధ్వర్యంలో తిరంగ యాత్ర



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), ఆగస్టు 13:

బిజెపి జాతీయ పార్టీ పిలుపుమేరకు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం బిజెపి పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్ యాదవ్ ఆధ్వర్యంలో తిరంగ యాత్ర ర్యాలీ నిర్వహించడం జరిగిందని పెద్దపల్లి. పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే నెలలో జమ్మూ కాశ్మీర్లోని పహాల్గం ప్రాంతంలో పాకిస్తాన్ ఉగ్రవాదులు చేసిన దమనకాండకు ప్రతీకారంగా పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులను అణచివేయడానికి చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయం సాధించడం జరిగిందన్నారు . ఈ విజయాన్ని బీజేపీ జాతీయ పార్టీ దేశవ్యాప్తంగా తిరంగ యాత్ర నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగినది. దానిలో భాగంగా నేడు పెద్దపల్లి పట్టణంలో తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగినది అన్నారు . భారత సైన్యం సాధించిన విజయాలను, మోదీ ప్రభుత్వ నిబద్ధతను ప్రజలకు తెలియజేసేల తిరంగ ర్యాలీ నిర్వహించడం జరిగినది అన్నారు .ఈ ర్యాలీలో బీజేపీ కార్యకర్తలు, జాతీయవాదులు జాతీయ జెండాలను పట్టుకొని ర్యాలీ లో పాల్గొన్నారు. ఆపరేషన్ సింధూర్ విజయన్ని జాతి విజయంగా అందరు పంచుకోవడానికే తీరంగ ర్యాలీలు బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతున్నది అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు పెద్దపల్లి మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ జిల్లా కౌన్సిల్ మెంబర్ కావేటి రాజగోపాల్ సీనియర్ నాయకులు తంగేడు రాజేశ్వరరావు పోలసాని సంపత్ రావు ఈర్ల శంకర్ వోల్ల తిరుపతి ఎర్రోళ్ల శ్రీకాంత్ గుడ్ల సతీష్. బోలవేన సురేందర్.బొడ్డుపల్లి కుమార్ గాదశి సతీష్ ఉమేష్ హరీష్ మధు శివ సాయి అంజి పురేల రాజెశం ఉదయ్ వినోద్ పవన్ ప్రశాంత్ రమేష్ శ్రీనివాస్ సందీప్ శ్యామ్ ఆకాష్ రాజు రేవంత్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటింటికీ వాడవాడకు వచ్చి సమస్యలు తెలుసుకుని పరిష్కరించడానికే పట్టణ కాంగ్రెస్ పర్యటన

### - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి



ఎల్లారెడ్డిపేట ,ఆగస్టు 13(ప్రజా జ్యోతి):

తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ సిటీలో ముంపు ప్రాంతాలలో పర్యటించి ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నట్లే ఎల్లారెడ్డిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నిబాబు ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని అన్ని వాడలలో ఇంటింటికి తిరిగి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకుని అధికారులతో పరిష్కరించడానికి పర్యటిస్తున్నామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి పేర్కొన్నారు, బుధవారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కిష్టం పల్లి నుండి కిషన్ దాస్ పేట యాదవ కాలనీ ఇందిరమ్మ కాలనీలలో స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కలిసి ఇల్లిల్లు తిరిగి

ప్రజల నుండి సమస్యలు తెలుసుకోవడం జరిగిందని వెంటనే సమస్యలను ఎంపీడీవో సత్తయ్య ఈవో ప్రవీన్ లతో మాట్లాడడం జరిగిందన్నారు, విద్యుత్తు పోల్స్ విద్యుత్ లైన్స్ అవసరమున్న చోట సెస్ అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరుగుతుందన్నారు, కిష్టం పల్లి లో కిషన్ దాస్ పేట యాదవ కాలనీలో ఇందిరమ్మ కాలనీలో మురికి కాలువలను రోడ్డుకు ఇరువైపులా పెరిగిన గడ్డిని పరిశీలించడం జరిగిందన్నారు, వెంటనే రోడ్డుకు ఇరువైపులా పెరిగిన గడ్డిని ఫ్రేంట్ బ్లేడ్ ట్రాక్టర్ తో తొలగించాలని మురికి కాలువలను ఎప్పటికప్పుడు పారిశుద్ధ కార్మికులతో శుభ్రపరచాలని బ్లీచింగ్ పౌడర్తో క్లీన్ చేయించాలని గడ్డి మందులు స్ప్రే చేయించాలని పర్యటన లోనే సంబంధిత అధికారులతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు చెర వానిలో మాట్లాడారు, దోమల వల్ల పిల్లలకు పెద్దలకు విష జరాలు వస్తున్నాయని వివిధ ఆసుపత్రులు జరపీడులతో కనిపిస్తున్నాయి అని వారు చెప్పారు, బి ఆర్ ఎస్ పార్టీ లాగా కాంగ్రెస్ పార్టీ కాదని ప్రజా పాలన అందిస్తున్న ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వమన్నారు, ప్రజలు నాయకుల వద్దకు వచ్చి సమస్యలు చెప్పడం కాదు ప్రజల వద్దకు పాలన లాగా మీ ఇంటింటికి మీ వాడవాడకు వచ్చి సమస్యలు తెలుసుకుని పరిష్కరించడం జరుగుతుందన్నారు, మీకు అందుబాటులో మేముంటాం మా కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు గుర్రపు రాములు ఎడ్ల రాజకుమార్ బింగి మల్లేశం యాదవ్ ఎస్కే నవాబులు ఉంటారని ఏ సమస్యలైనా వారికి చెప్పండి అధికారంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున బాధ్యతగా పరిష్కరిస్తామన్నారు, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని 14 వాడల్లో షెడ్యూల్ ప్రకారం పూర్తి చేసేంతవరకు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పర్యటనలు ఉంటాయన్నారు,

ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిర్ల లింగాగౌడ్. బండారి బాల్రెడ్డి.. నంది కిషన్ . ఎడ్ల రాజకుమార్ గుర్రపు రాములు.పందిర్ల శ్రీనివాస్ గౌడ్. గన్న మల్లారెడ్డి.గంట అంజా గౌడ్. పుల్లయ్య గారి తిరుపతి.అంతేర్పుల గోపాల్. బింగి మల్లేశం యాదవ్, కోనేటి పోచయ్య.గంట బుచ్చాగౌడ్. గడ్డం జితేందర్. గంట వెంకటేష్. గొల్లపల్లి ప్రతాపరెడ్డి. మిరియాల కర్ రాజేష్. పయ్యావుల దేవయ్య. పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు నవాబ్. బీపేట రాజకుమార్ సోషల్ మీడియా ప్రతినిధి ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలను నిరోధించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**ఎజిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమం**





**జగిత్యాల,ఆగస్టు 13, (ప్రజాజ్యోతి):**
మాదకద్రవ్యాల వ్యతిరేక పోరాటం కేవలం ఒక వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాక, సామాజిక కర్తవ్యం గా గుర్తిస్తూ, మాదకద్రవ్యాల రహిత సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం మేరకు జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు బుధవారం రోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియశిలా భాగస్వామి అవుతానని, డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ,నాతో పాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం,కొనుగోలు, అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తాను అని డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేశారు. కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమంలో కలెక్టర్ సత్య ప్రసాద్ ఐఏఎస్ తో కలిసి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనం నడిపితే జైలు శిక్ష తప్పదు.

**ఎడ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ఒక వ్యక్తి కి పది రోజుల జైలు,**

**ఎమద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తి కి జైలు శిక్ష విధించిన ధర్మపురి మేజిస్ట్రేట్ యేగి జానకి**

**ధర్మపురి,ఆగస్టు 13, (ప్రజాజ్యోతి):**
వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ ఆదేశానుసారం, రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం నిన్న డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా, పట్టుబడిన ఒక వ్యక్తి నీ కోర్టులో హాజరుపరిచారు ధర్మపురి మేజిస్ట్రేట్ యేగి జానకి ఉత్కూర్ కు చెందిన కండ్లే ప్రశాంత్ కు పది(10)రోజుల జైలు శిక్ష విధించారు. ఈ సందర్భంగా, ఎవరైనా వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

# బహుజనుల ఆరాధ్య దైవం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**ఎమాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్**



**జగిత్యాల టౌన్, ఆగస్టు 13,(ప్రజాజ్యోతి):**
జగిత్యాల పట్టణం లోని గొల్లపల్లి బైపాస్ చౌరస్తా లో బుధవారం రోజున శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా మాజీ మంత్రి మాజీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రాజేశం గౌడ్ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్ గౌడ సంఘం నాయకులతో కలిసి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసిన జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్.ఈ సందర్భంగా దావ వసంత సురేష్ మాట్లాడుతూ తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీకగా నిలిచారు.సబ్బండ వర్గాలకు రాజకీయ,సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో సువర్ణాక్షరాలతో ఎప్పటికీ నిలిచి ఉంటుంది.కుల,మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం దక్కాలనే సమ సమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో ఆనాటి కాలంలోనే పాపన్నగౌడ్ పోరాడడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు.17వ శతాబ్దంలోనే బహుజన రాజుగా చరిత్ర పుటల్లో నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మనందరికీ ఆదర్శం.375 సంవత్సరాల క్రితమే కుల మత జాతి విభేదాలు లేకుండా సమ సమాజ స్థాపన కోసం గొప్ప పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు.విశ్వకీర్తిని పొందిన పాపన్న గొప్పతనాన్ని స్మరించుకునేందుకు ప్రతి ఏటా వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు

**జగిత్యాల టౌన్,ఆగస్టు 13, (ప్రజాజ్యోతి):**
జగిత్యాల జిల్లా కేంద్రంలో బైపాస్ రోడ్డు లోని గొల్లపల్లి చౌరస్తా లో శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసిన మంత్రి శ్రీధర్ బాబు,అడ్లూరి లక్ష్మణ్ కుమార్,గడ్డం వివేక్ వెంకటస్వామి,టీపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్,జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్,చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,మాజీ లైబ్రరీ ఛైర్మెన్ డా చంద్ర శేఖర్ గౌడ్,జిల్లా గౌడ సంఘం సభ్యులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.జిల్లా కేంద్రానికి విచ్చేసిన మంత్రులకు మొక్కను



అందజేసి,శాలువా తో సత్కరించి స్వాగతం పలికిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ



**గొల్లపల్లి, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి):**
జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డులోని గొల్లపల్లి చౌరస్తా వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆజాది యోధుడిగా, ప్రజల హక్కుల కోసం పోరాడిన మహనీయుడిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ఆయన సేవలు, త్యాగాలు ప్రతి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణలో తెలంగాణ తల్లికి అవమానం

**జిల్లా కన్వీనర్ బంగారు దీపక**




**జగిత్యాల టౌన్,ఆగస్టు 13, (ప్రజాజ్యోతి):**
జగిత్యాల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సర్కిల్ వద్ద గత ప్రభుత్వం ప్రతిష్టించిన తెలంగాణ తల్లి విగ్రహం చుట్టూ నిత్యం వేలాది మంది జగిత్యాల జిల్లాకి వస్తూ ఉంటారు పోతూ ఉంటారు అలాంటి స్థానంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి కుడి చేయి అనివార్య కారణాలవల్ల విరిగిపోయింది.ఆ సంఘటన జరిగి సంవత్సరాలు గడిచిన ఇంతవరకు స్థానిక మున్సిపల్ అధికారులు కండ్లకు గంతలు కట్టుకొని ఏ మాత్రం పట్టించుకోకుండా ఉండడం నిజంగానే తెలంగాణ తల్లికి తెలంగాణ రాష్ట్రంలోనే ఘోర అవమానంగా భావించాల్సి ఉంది కాబట్టి వెంటనే స్థానిక ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులు స్పందించి విగ్రహానికి మరమ్మతులు చేయాల్సిందిగా అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్ బంగారు దీపక్ డిమాండ్ చేశారు.నిర్లక్ష్యం వహిస్తే జిల్లాలోని అన్ని అంబేద్కర్ సంఘం ప్రజా సంఘాలు సంప్రదించి పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని చెప్పారు.

# ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ని కలిసిన ఇరిగేషన్ సూపరింటెంట్ ఇంజనీర్

**జగిత్యాల టౌన్ ఆగస్టు 13,(ప్రజాజ్యోతి):**
జగిత్యాల సర్కిల్ ఇరిగేషన్ సూపరిండెంట్ ఇంజనీర్ గా బాధ్యతలు చేపట్టిన యం.రమేష్ జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలిసి పుష్ప గుచ్ఛన్ని అందజేశారు.వారి వెంట ఈఈ చక్రూ నాయక్,డి ఈ భాస్కర్ ఉన్నారు.



# సంక్షేమ హాస్టల్స్కు నిత్యావసర సరుకులు నిలిపివేత

- లక్షల రూపాయలు పెండింగ్
- ఈఎండీ ఎలా కట్టాలి
- కొత్త టెండర్లు పిలవడం అమానుషం




**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 13,(ప్రజాజ్యోతి)**
తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ హాస్టల్సు నిత్యావసర సరుకులైన కూరగాయలు, పండ్లు, గుడ్లు, మాంసం నిలిపివేస్తున్నట్లు సప్లయిదారులు తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పలువురు అధికారులకు తమ గోడును వెల్లబుచ్చుకుని వినతి పత్రాలు సమర్పించారు. అనంతరం మీడియా విలేకరులతో మాట్లాడుతూ గత 5నెలలుగా నిత్యావసర సరుకులు సప్లయ్ చేసిన వాటికి లక్షల్లో బిల్లులు పెండింగ్ పెట్టారని కొత్త ఈఎండీ పాలసీతో డబ్బులు కట్టాలని ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. కనీసం ఈఎండీ ఫారాలు కొనడానికి కూడా డబ్బులు లేవని అన్నారు. కొత్త టెండర్ విధానాన్ని ప్రభుత్వం మానుకోని పాత టెండర్ విధానాన్ని కొనసాగించాలని కోరారు. కొత్త టెండర్లతో కార్పొరేట్ సంస్థలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసే అవకాశాన్ని కల్పించడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఏళ్ళ తరబడి ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తూ వందలాది కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నాయని హఠాత్తుగా కొత్త ఈఎండీ పాలసీ తీసుకవచ్చి కార్పొరేట్ సంస్థలకు అప్పజేప్పడంపై పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలతో పాటు చిన్న సన్నకార రైతుల పొట్ట కొడుతున్నా రని అన్నారు. కొత్త విధానాన్ని మానుకోని వెంటనే పాత పద్ధతినే అనుసరించి తమకే నిత్యావసర సరుకులను సంక్షేమ హస్టల్లకు సప్లయ్ చేసే అవకాశాన్ని కల్పించాలని కోరారు. మెను ప్రకారం సప్లయ్ చేయడం ఎవరి వల్ల సాధ్యం కాదని అయినప్పటికి సీజనల్ పండే కూరగాయలు దూరప్రాంతాల నుండైనా సప్లయ్ చేస్తున్నామని అన్నారు. ధరలు కూడా కాలానుగుణంగా మారి హమాలీ ధరలు కూడా పెరగడం, ట్రాన్స్పోర్టు చార్జీలు, డీజిల్చార్జీలు పెరగడం వల్ల ధరలకు అనుగుణంగా పెంచి బిల్లులు చెల్లించి ఆదుకోవాలనీ టెండర్లు తమకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో నిత్యావసర సరుకులు పంపిణీని నిలిపి వేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనను కొనసాగిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సంక్షేమ హాస్టల్ కు నిత్యావసర సరుకుల సప్లయ్లో కొనసాగుతున్న టెండరాదారులు కె అమర్బాబు, జే వెంకటేష్, బి చిరంజీవి, మనోజ్ గౌడ్, కె శ్రీనివాస్రెడ్డి, బి అంజయ్య, జి నాగరాజు, బి రాజు, ఎండి సిద్దిక్ అలీ, ఎన్ శ్రీనివాస్, బి అనిల్, బి సంతోష్, జి రాజేందర్, జె శ్రీనివాస్, ఆర్ శంకర్, జె శ్రావన్కుమార్, కె హరీష్, బి కనకయ్య, బి కారుణ్య, జి రజిత, తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్, సిపి, మున్సిపల్ కమిషనర్

**ముంపు నివారణ చర్యలపై సమీక్ష**




**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 13, (ప్రజాజ్యోతి)**
నగరంలో వరద ప్రభావిత ప్రాంతాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సిపి గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ బుధవారం పరిశీలించారు. భారీ వర్షం కురిసినప్పుడు తొందరగా ముంపునకు గురవుతున్న జగిత్యాల రోడ్డు, వన్ టౌన్ ఏరియా, నగరంలో ప్రధాన నాలాలు ప్రవహించే ప్రాంతాలను పరిశీలించారు. వరద నీరు త్వరగా వెళ్లేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ముంపు సమస్య పరిష్కారానికి మున్సిపల్ కమిషనర్ కు కలెక్టర్ పలు సూచనలు చేశారు. నగరంలో తరచుగా ముంపునకు గురవుతున్న ప్రాంతాల్లో పకడ్బందీగా డ్రైనేజీల నిర్మాణం, నాలాల ఎత్తు పెంచడం, అసంపూర్తిగా ఉన్న కల్వర్టులను నిర్మించడం తదితర అంశాలపై చర్చించారు. వరద నీరు త్వరితగతిన వెళ్లేందుకు ఉన్న అన్ని మార్గాలను అన్వేషించాలని, వాటికి సంబంధించిన నిర్మాణ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జగిత్యాల రోడ్డులో మంజూరైన ప్రధాన నాళా నిర్మాణాన్ని ప్రారంభించాలని, వన్ టౌన్ వద్దగల నాలా పునర్నిర్మాణానికి ఎస్టిమేషన్ సిద్ధం చేయాలని అన్నారు. ప్రధాన నాలాలో ఉన్న పూడికను తొలగించాలని ఆదేశించారు.

**కమాండ్ కంట్రోల్ రూమ్ సందర్శన**
కరీంనగర్ మున్సిపల్ కార్యాలయంలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సిపి గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి పర్యవేక్షించారు. సీసీ కెమెరాల పనితీరును పర్యవేక్షించారు. పోలీస్, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో కంట్రోల్ రూమ్ పర్యవేక్షించాలని అన్నారు. కంట్రోల్ రూమ్ సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులుతెలియజేయాలని ఆదేశించారు. కంట్రోల్ రూమ్ సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

# అపోలో రిచ్ హాస్పిటల్ లో అవయవ దానం పై అవగాహన సదస్సు




**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 13, (ప్రజాజ్యోతి)**
అవయవ దానంపై అవగాహన కల్పించేందుకు అపోలో రీచ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో బుధవారం కరీంనగర్లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కరీంనగర్ ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ ఎనమల్ల నరేష్, జనరల్ సెక్రటరీ డాక్టర్ నవీన్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా హాస్పిటల్ వైద్యులు మాట్లాడుతూ. "మెదడు మరణం" ( బ్రెయిన్ డెత్) యొక్క అర్థం, నిర్ధారణ విధానం, పరీక్షలు, అలాగే అవయవ సేకరణ ప్రక్రియపై వివరణ ఇచ్చారు. దేశంలో ప్రతి సంవత్సరం వేలాది మంది అవయవాల కొరత కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారని, ఒకే దాత 8 మందికి ప్రాణం పోసి, 50 మందికి పైగా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచగలదని తెలిపారు. మరణానంతరం కంటి, గుండె, మూత్రపిండాలు, కాలేయం, ఊపిరితిత్తులు వంటి అవయవాలను దానం చేయవచ్చని చెప్పారు. అవయవ దానానికి ముందుగా కుటుంబ సభ్యులకు తెలియజేయడం,ఫారమ్ నింపడం, దాత కార్డు పొందడం ముఖ్యమని వివరించారు. "మరణానంతరం మన శరీరం మట్టి అవుతుంది కానీ అవయవ దానం చేస్తే మరొకరికి జీవం అవుతుంది" అని పరిపాలనాధికారి డాక్టర్ నాగ సతీష్ కుమార్ అన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఈ మహోన్నత కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వైద్య బృందానికి, డాక్టర్ నాగ సతీష్ కుమార్,అపోలో హాస్పిటల్స్ వైస్ ప్రెసిడెంట్ మార్కెటింగ్ గడ్డం ప్రశాంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శరత్ పుట్ట (సీనియర్ కన్సల్టెంట్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్), డాక్టర్ రవిచంద్ సిద్ధాచారి (సీనియర్ కన్సల్టెంట్ లివర్ ట్రాన్స్ప్లాంట్ సర్జన్), డాక్టర్ వేముల పరమేశ్వర్ (కన్సల్టెంట్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్), డాక్టర్ యజ్ఞమునేష్ (కన్సల్టెంట్ న్యూరో క్రిటికల్ యూనిట్), డాక్టర్ సునీల్ (కన్సల్టెంట్ క్రిటికల్ కేర్) ఇతర వైద్య బృందం పాల్గొన్నారు.

# డ్రగ్స్ నివారణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**కోనరావుపేట ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి**



**కొనరావు పేట:ఆగస్టు.13(ప్రజా జ్యోతి)**
డ్రగ్స్ నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోనరావుపేట ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి అన్నారు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో డ్రగ్స్ ముప్పుపై విద్యార్థులకు విస్తృతంగా అవగాహన కల్పించరూ ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రగ్స్ వాడకంతో కలిగే శారీరక మానసిక సామాజిక నష్టాలపై వివరించారు చిన్నవయసులోనే మత్తు పదార్థాలకు అలవాటు పడటం వలన భవిష్యత్తును చెడగొడుతుందని సూచించారు అటువంటి పరిస్థితుల్లో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని అన్నారు ఎవరైనా డ్రగ్స్ కానీ ఇతర మత్తు పదార్థానికి బానిస అయినట్లు తెలిస్తే తమ దృష్టికి తీసుకురావాలని వారికి తగిన కౌన్సిలింగ్ ఇవ్వబడుతుందని ఉపాధ్యాయులకు సూచించారు ఎవరైనా డ్రగ్స్ విక్రయించిన లేదా వినియోగించిన గమనించిన వారు తక్షణమే డయల్ 100 లేదా 1908 కు సమాచారం ఇవ్వాలని అన్నారు సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు అనంతరం విద్యార్థులచే మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు విద్యార్థులను సమాజంలో మంచి పౌరులుగా మారి ఇతరులకు కూడా ఈ అవగాహనను పంచాలని పిలుపునిచ్చారు

# కరీంనగర్,సిరిసిల్ల జిల్లాల కలెక్టర్లకు కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫోన్

**ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని కోరిన బండి సంజయ్**

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 13, (ప్రజాజ్యోతి)**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొద్దిసేపటి క్రితం కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల కలెక్టర్లు పమేలా సత్పతి, సందీప్ కుమార్ ఝా లకు ఫోన్ చేశారు. ప్రస్తుతం న్యూఢిల్లీలో ఉన్న కేంద్ర మంత్రి నార్త్ బ్లాక్ లోని తన కార్యాలయం నుండి ఆయా కలెక్టర్లకు ఫోన్లు చేసి ఆయా జిల్లాల్లో ఇప్పటి వరకు కురిసిన వర్షాలు, జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. రానున్న మూడు రోజులపాటు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించిన నేపథ్యంలో తీసుకున్న ముందస్తు జాగ్రత్తలపై ఆరా తీశారు. అకస్మిక వరదలు సంభవిస్తే ఎన్డీఆరెఫ్ సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ నష్ట నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్యుత్ కు సంబంధించి అత్యవసర సమయాల్లో ఉపయోగించుకునేందుకు వీలుగా మొబైల్ ట్రాన్ఫర్స్ అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రెండు జిల్లాల పరిధిలో ప్రజలకు ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా 24 గంటలు అందుబాటులో సిబ్బంది సేవలను ఉంచాలని కోరారు. భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రజలకు సూచించారు.

# ఇందిరమ్మ ఆశయం దిశగా ప్రజా పాలన

## అర్హులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం :కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్



**తంగళ్ళపల్లి, ఆగస్టు 13: (ప్రజా జ్యోతి)**
తంగళ్ళపల్లి మండలం నేరెల్ల గ్రామం లో ఇందిరమ్మ ఇళ్లు కు భూమి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో నిజమైన పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ వారికి అండగా ఉంటున్నారు అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కు ప్రభుత్వం ఇసుక ఉచితంగా ఇవ్వడం జరుగుతుందనిలబ్ధిదారులు వినియోగించుకోవాల్సిందిగా కోరారు. ప్రజా ప్రభుత్వంలో ఆరు గ్యారెంటీలు తప్పకుండా అమలు చేసి తీరుతామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేస్తూ ముందుకు వెళుతుందని అన్నారు, అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పథకాలు అమలు చేస్తుందని అన్నారు. రైతు భరోసా, రైతు బీమా, రైతు రుణమాఫీ, 500 కే గ్యాస్ సిలిండర్, 2 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ఇందిరా మహిళ శక్తి కింద క్యాంటీన్లు, మిల్క్ పార్లర్, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్ ఇతర స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేస్తుందని అన్నారు. నెలకు 6 కిలోల సన్న బియ్యం రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను పట్టించుకున్నదే లేదన్నారు, వాళ్ల జేబులను నింపుకోవడానికి తప్ప ప్రజల గురించి ఆలోచించింది లేదన్నారు, ఈ ప్రజా ప్రభుత్వంలో అక్రమాలకు చోటు లేదన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వానికి, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లింగాల భూపతి, సత్తు శ్రీనివాస్ రెడ్డి, మునిగెల రాజు,గుగ్గిళ్ళ భరత్, గ్రామ శాఖ అధ్యక్షుడు కోల శంకర్ ,ఆనందం, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపల్లి జెడ్ పిహెచ్ఎస్‌లో సైకిళ్లు పంపిణీ చేసిన బీజేపీ నేతలు



**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు13 ప్రజా జ్యోతి**
మోదీ కానుకగా బండి సంజయ్ జన్మదినంను పురస్కరించుకొని కరీంనగర్ పార్లమెంట్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు,కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అందించిన ఉచిత సైకిళ్లను గొల్లపల్లి ఉన్నత పాఠశాలలోని పదవతరగతి విద్యార్థులకు జిల్లా బీజేపీ అధ్యక్షులు రెడ్డబోయిన గోపి పంపిణీ చేశారు. మండల బీజేపీ అధ్యక్షుడు రేపాక రామచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రెడ్డ బోయిన గోపి మాట్లాడుతూ కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి ,కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ తన జన్మదినం సందర్భంగా తన పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలోని పదవ తరగతి విద్యార్థులందరికీ తనవంతుగా ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేయాలని నిర్ణయించారని తెలిపారు. అందులో భాగంగా జిల్లా కేంద్రాల్లోని ఉన్నత పాఠశాల ల విద్యార్థులకు ముందుగా ఇట్టి సైకిళ్లు పంపిణీ చేశామని అనంతరం మండలంలోని ఉన్నత పాఠశాలల విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేస్తున్నామన్నారు. బండి సంజయ్ కుమార్ కు పదవతరగతి విద్యార్థులు పాఠశాలకు వెళ్లడానికి పడుతున్న ఇబ్బందులను గుర్తించి విద్యార్థిని విద్యార్థులు సకాలంలో పాఠశాలలకు చేరుకునేందుకు సైకిళ్లను అందించాలని నిర్ణయించి తను స్వంతంగా విద్యార్థులకుఉచితంగా సైకిళ్లను అందించారని తెలిపారు. విద్యార్థులందరూ పదవతరగతి పరీక్షల్లో ఉత్తమ శ్రేణుల్లో ఉత్తీర్ణులు కావాలని అదే విద్యార్థులు బండి సంజయ్ కి విద్యార్థులుఇచ్చే కానుక కావాలని ,అప్పుడే బండి సంజయ్ కుమార్ ఆకాంక్ష కూడా నెరవేర్చిన వారవుతారని రెడ్డ బోయిన గోపి తెలిపారు. విద్యార్థులు సైకిళ్లను సద్వినియోగం చేసుకొని పాఠశాలకు సకాలంలో చేరుకొని శ్రద్ధగా చదువుకుని పాఠశాలకు,తల్లి దండ్రులకు మంచి పేరుతేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి పేట ఎం ఈ ఓ జి.కృష్ణహరి,బీజేపీ నాయకులు తిరుపతిరెడ్డి,దాసరి గణేష్,నంది నరేష్, బుగ్గారెడ్డి,శ్రీశైలం, షాగ లక్ష్మణ్,కిరణ్ నాయక్,రంజిత్ మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు దాసరి పూర్ణిమ,తేజశ్రీ తోపాటు పలువురు బీజేపీ నాయకులు,కార్యకర్తలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీ,ఉపాధ్యాయులు ,విద్యార్థుల తల్లి దండ్రులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవు

## కోనరావుపేట ఎస్సై కె ప్రశాంత్ రెడ్డి

**కోనరావుపేట:ఆగస్టు.13(ప్రజా జ్యోతి)**
అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే చర్యలు తప్పవని కోనరావుపేట ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి అన్నారు మండలం లోని వట్టిమల్ల గ్రామంలో మంగళవారం రాత్రి 8 గంటలకు మూలవాగు ద్వారా ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వట్టి మల్ల గ్రామానికి చెందిన బనాల రమేష్ ను పోలీస్ లు గ్రామ శివారులో పట్టుకొని విచారించి అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశామని ఇసుక తరలిస్తున్న తన మహీంద్రా ట్రాక్టర్ మరియు



ట్రాలీని సీజ్ చేశామని తెలిపారు ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి లేకుండా మూలవాగు నుండి ఇసుక తరలిస్తే వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని కోనరావుపేట ఎస్సై కె ప్రశాంత్ రెడ్డి హెచ్చరించారు. ప్రజలకు ఇసుక అక్రమ రవాణా గురించి సమాచారం తెలిస్తే వెంటనే 100 డయల్ చేసి పోలీస్ వారికి సహకరించాలని కోరారు

# నవోదయ దరఖాస్తులకు గడువు పొడిగింపు

**చొప్పదండి, ఆగస్టు 13 ( ప్రజా జ్యోతి):**
చొప్పదండి జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తుల గడువు పొడిగించినట్లు ప్రిన్సిపల్ పి. మంగతాయారు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఐదవ తరగతి చదువుతున్న అభ్యర్థులందరికీ గడువు ఆగస్టు 27వ తేదీ వరకు పొడిగించినట్లు పేర్కొన్నారు. సదవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు ఉపయోగించుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి

## ప్రజా ఆరోగ్య పరిరక్షనాకే కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యం:

## యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మునిగేలా రాజు



**తంగళ్ళపల్లి, ఆగస్టు 13: ( ప్రజా జ్యోతి)**
తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామంలో వంగరి సుమలత %ఔ/ా% శ్రీనివాస్ కు రూ.32,500 ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గ్రామశాఖ అధ్యక్షుడు గుగ్గిళ్ళ రాములు గౌడ్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేసిన నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయి వైద్యం చేయుంచుకోలేని పేదలకు సీఎంఆర్ఎఫ్ కొండంత అండగా నిలుస్తుందని అన్నారు.నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఒక వరంలా మారిందని అన్నారు.చెక్కు మంజూరుకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి, సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు టోనీ లకు ధన్యవాదాలు తెలిపిన లబ్ధిదారులు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులు మునిగేల రాజు ,మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ళ భరత్ గౌడ్ , కోల గంగారామ్ ,కునవేని వినోద్ , గుగ్గిళ్ళ అభిషేక్, సాయిరాం,మహేష్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు

# కలసికట్టుగా మాదక ద్రవ్యాల ను నిర్మూలించాలి

**చిట్యాల( ప్రజా జ్యోతి ) ఆగస్టు 13:**
మాదకద్రవ్యాల నిర్మూలనకు కలిసికట్టుగా కృషి చేయాలని మండల విద్యాధికారి కోడెపాక రఘుపతి అన్నారు. బుధవారం స్థానిక ఉన్నత పాఠశాలలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఏఎస్ఐ మధుసూదన్, మండల విద్యాశాఖ అధికారి కోడెపాక రఘుపతి లు హాజరయ్యారు. పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థుల అందరి చేత మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ మనుగడకు మాదకద్రవ్యాలు పెనుముప్పు గా మారుతుందని దీనిని అందరం కలిసికట్టుగా నిర్మూలించాలని అన్నారు. యువత మాదకద్రవ్యాల కు దూరంగా ఉన్నప్పుడే శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఎదుగుతాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్మ రాజమౌళి రామనారాయణ శ్రీనివాస్ ఉస్మాన్ అలీ శంకర్ బుర్రసరయ్య సరళ దేవి నీలిమారెడ్డి విజయలక్ష్మి మౌనిక స్వామి సూరం సాంబమూర్తి గుర్రపు చందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముత్యాలమ్మ బోనాల పండుగ

**మరిపెడ,ఆగస్టు13(ప్రజాజ్యోతి):**
మరిపెడ మండలం వీరారం గ్రామంలో ముత్యాలమ్మ బోనాల పండుగను బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు డప్పు చప్పుల మధ్య బోనాలతో ఊరేగింపుగా ముత్యాలమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు.అక్కడ ముత్యాలమ్మ అమ్మవారికి పసుపు,కుంకుమతో బోనం చెల్లించారు.పాడి పంటలు పండి ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అక్కడి గ్రామ దేవత వేడుకున్నారు.అనంతరం అమ్మవారికి యాటలు,కోళ్లు బలిచ్చి మొక్కులు తీర్చుకున్నారు..